

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 11, మే 2025 పేజీలు - 8


# వైభవంగా రెండవ రోజు నృసింహ జయంతి మహోత్సవములు







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర వైశాఖ శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి వైశాఖ శుద్ధ చతుర్దశి ఆదివారం వరకు మూడు రోజులు శ్రీ నృసింహ జయంతి మహోత్సవములు దివి 9-5-2025 నుండి 11-5-2025 వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుచున్నవి. శనివారం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్య ఆరాధనలు అనంతరం నృసింహ జయంతి మహోత్సవంలో భాగంగా ఉదయము నిత్య నృసింహ మూల మంత్ర హవనములు, లక్ష్మీ సూక్త, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణములు, అభిషేకములు, నవ కలశ స్నపనము, శ్రీ స్వామివారి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన నిర్వహించారు. అనంతరము శ్రీ స్వామివారి కా ళీయమర్దన కృష్ణాలంకారం గావించిన ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, వేద పండితులు, అర్చకులు, పారాయనీకులు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ఆలయ మాడ వీధులలో ఊరేగించినారు. యధావిధిగా యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాత గుట్టలోనూ నృసింహ జయంతి మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్నవి. ఈ వేడుకలలో ఆలయ ఈవో ఎస్.వెంకటరావు, సహాయ కార్యనిర్వాహణాధికారులు పర్యవేక్షకులు, దూశెట్టి కృష్ణ, శంకర్ నాయక్, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# 22 తులాల బంగారం స్వాధీనం

## గేటుకు తాళము వేసిన ఇండ్లే టార్గెట్‌గా

## దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్







**నల్గొండ జిల్లా బ్యూరో**

దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుని వద్ద నుండి 22 తులాల బంగారు ఆభరణాలు (సుమారు 22 లక్షల విలువ), రెండు కటింగ్ మిషిన్లు, గ్లోవ్స్, ఒక సెల్ ఫోన్ స్వాధ నం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపారు. నల్గొండ పట్టణంలో గత మూడు నెలలుగా కాలనీలలో గేటుకు తాళం వేయడంతో వాటిని లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు జరుగుతుండడంతో, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ దేశానుసారం నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలుగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం 9 గంటలకు పాతబస్తీలోని ఒక బంగారు ఆభరణాల దుకాణం దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బంగారు ఆభరణాలు అమ్మడానికి రావడంతో నమ్మదగిన సమాచారం మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అతని సిబ్బంది అతనిని పట్టుబడి చేసి విచారించగా నేరస్తుడు దొంగతనాలకు పాల్పడినట్టు తెలిపారు. నేరస్థుడు పాలడుగు నరేష్ తండ్రి లింగయ్య వృత్తి సుతారీ మేస్త్రి గ్రామంకొత్తపల్లి నల్గొండ మండలము. ఇతను చిన్నతనం నుండే దొంగతనాలకు అలవాటు పడి తాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసై గతంలో 4 కేసులలో జైలుకు వెళ్ళినాడు. ఈ క్రమంలో బాగా అప్పులై తిరిగి తన ప్రవృత్తిని మార్చుకోకుండా దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ వరకు నల్లగొండ పట్టణంలో మొత్తం పది ఇండ్లలో ప్రధాన ద్వారానికి ఉన్న డోర్ హ్యాండిల్‌ను కట్టర్ మెషిన్‌తో కటింగ్ చేసి, ఇంట్లోని బీరువాను పగలకొట్టి, అతను పనిచేసే హ్యాండ్ గ్లోవ్స్ తొడుక్కొని బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం చేసేవా డని వాటిలో వచ్చిన డబ్బులను తాగుడుకు, చెడు వ్యసనాలకు ఖర్చు చేసేవాడని తెలిపారు. టౌన్‌లో 8, టూ టౌన్‌లో ఒకటి, రూరల్‌లో ఒకటి నమోదులి కాగా, ఇతని నుండి 22 తులాల బంగారు ఆభరణాలు, రెండు కటింగ్ మిషిన్లు, ఒక జత గ్లోవ్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు. డీఎస్పీ కే.శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు సైదులు, సందీప్, గోపాల్ రావు, సిబ్బంది వెంకన్న, వెంకట్ నారాయణ, రబ్బానీ, లింగా రెడ్డి, షకీల్, శ్రీకాంత్, సైదులు, కృష్ణ, అంజద్‌లు నిందితున్ని పట్టుబడి చేసినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు నెలజీతం

### - మిగతా సభ్యులు కూడా విరాళం ప్రకటించాలి

### - ఈ టైంలో దేశానికి మద్ధతుగా నిలబడాలి

### - శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తన నెలజీతాన్ని నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు అందజేస్తామని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శాసనమండలి చైర్మన్‌గా, శాసన మండలి సభ్యులందరూ కూడా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళం ప్రకటించాలని కోరుతున్నామని తెలిపారు. శనివారం నల్గొండలో క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాకిస్తాన్‌తో భారత్ వీరోచిత పోరాటం చేస్తుందన్నారు. సరిహద్దులో పాకిస్తాన్‌కు భారతసైన్యం ధీటుగా జవాబు ఇస్తుందన్నారు. ఇండియా యుద్ధనీతిని పాటిస్తూ దాడులు చేస్తుందన్నారు. కేవలం ఉగ్రవాదులు ఉన్న ప్రాంతాలపైనే దాడులు జరుపుతుందన్నారు. పాకిస్తాన్ మాత్రం భారత పౌరులపై దాడులు చేస్తుందన్నారు. పాక్ యుద్ధ నీతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. పిఓకే స్వాధీనం చేసుకుంటే ఇలాంటి సంఘటనలు జరుగవన్నారు. ఈ సమయంలో భారత పౌరులందరూ దేశానికి మద్ధతుగా నిలబడాలని వీరజవాన్ మురళీనాయక్ మృతి చాలా బాధాకరమన్నారు. వీర జవాన్ చేసిన పోరాటం సాహసం వృధా కాదని దేశం ఖశ్చితంగా గొప్ప విజయం సాధిస్తుందని గుత్తా పేర్కొన్నారు.

# వ్యభిచార గృహంపై దాడి

### - ముగ్గురి అరెస్టు

### - మోటార్ సైకిల్, సెల్‌ఫోన్, నగదు స్వాధీనం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలోని విద్యానగర్ నందు వ్యభిచార గృహంపై దాడిచేసి, అట్టి గృహాన్ని నడుపుతున్న మహిళను, బాధితురాలిని, విటుడిని పట్టుకుని, వారి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్, రూ.600ల నగదు,సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ శనివారం తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## కోతులారంలో ఘనంగా నాభి శిల బొడ్రాయి కేదారేశ్వర స్వామి తృతీయ వేడుకలు

## అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

## ప్రత్యేక పూజలు చేసిన మండల చైర్మన్ టిపిసిసి అధ్యక్షులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు అన్నారు. శనివారం మండలంలోని కోతులారం గ్రామంలో నాభి శిల బొడ్రాయి శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి తృతీయ వార్షి వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవత బొడ్రాయి మరియు శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో విరాజిల్లని ఆకాంక్షించారు. మునుగోడు మండలం కోతులారం గ్రామంలో, ఉన్న శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర ఆలయానికి 400 సంవత్సరాల పూర్వ చరిత్ర ఉండడం చాలా గొప్ప విషయమన్నారు. శాసనమండలి సభ్యులు నెలకంటి సత్యం మాట్లాడుతూ ఈ దేవాలయం భవిష్యత్తులో నల్లగొండ జిల్లాలోనే కాక తెలంగాణలోనూ దివ్య క్షేత్రంగా మారనున్ననదని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. గ్రామ దేవత నాభి శిల బొడ్రాయి వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. వేద పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలని కనుల పండుగగా జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిందెలతో జలాభిషేకాలు జరిపి బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస గౌడ్ అనిత దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి, కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అమ్మ వారికి తలంబ్రాలు సమర్పించి,జలాభిషేకాలు జరిపి అమ్మవారికి తొలి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. చుట్టూ పక్క గ్రామాల నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస నేత, మండల ఇంచార్జ్ తహసీల్దార్ నేలపట్ల నరేష్, రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమీరెడ్డి జితేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,వంగాల యాదగిరిరెడ్డి, గట్టుపల్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ వట్టికూటి వెంకటేష్,మండల పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నరసింహ గౌడ్, కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, కోతులారం గ్రామం మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ, జాజుల ప్రభాకర్ గౌడ్,బీసీ సంఘం నాయకులు కనకాల శ్యామ్, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున్, ఈదులకంటి కైలాస్ తీర్పారి వెంకటేశ్వర్లు,జాల ప్రసాద్, కందుల లింగస్వామి గౌడ్, బంగారు రవి, తది తరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన మండలి చైర్మన్ టిపిసిసి అధ్యక్షులు

## మర్యాద పూర్వకంగా ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : నియోజకవర్గం కేంద్రం అయిన మునుగోడులో ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్యాంప్ కార్యాలయాన్ని ఇటీవల ఆధునికరించి ప్రారంభించినారు. శనివారం హైదరాబాద్ నుండి వివిధ కార్యక్రమాల కోసం మునుగోడు నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు ఆధునీకరించిన మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్నీ పరిశీలించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి ఘన స్వాగతం పలికి పూల బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆదర్శవంతంగా ఉన్నదని ప్రజల సమస్యలను పరిష్కారం కోసం నిర్మించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన తేనీటి విందును స్వీకరించి ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,స్థానిక మాజీ సర్పంచ్ మీర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణలో భాగంగా నీటి సరఫరా నిలిపివేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు గ్రామపంచాయతీలో రోడ్డు విస్తరణ లో భాగంగా మిషన్ భగీరథ డిఐ పైపు లైన్స్ మార్చడం వలన ఈ నెల 11 నుండి 12 తేదీల లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామ ప్రజలందరు సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన బొజ్జ సైదమ్మ గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు బొజ్జ సైదమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో కుటుంబం సభ్యులకు రూ.5000/-ల ఆర్థిక సహాయంను అందజే శారు. ఆపదలో ఉన్న వారికి తన వంతుగా ఆర్థిక సాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు పందుల నరసింహ, కురుమర్తి ముత్తయ్య, పరమేష్ పాల్గొన్నారు.

# మాయ మాటలతో మునుగోడు నియోజకవర్గ ప్రజలను మోసగించిన రాజగోపాల్ రెడ్డి



చండూర్, మేజర్‌న్యూస్ : మునుగోడు ప్రజల ఓట్లతో గెలిచి, మునుగోడు ప్రజల్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మోసం చేస్తున్నారని బిఆర్ స్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం చండూర్ జరుగుతున్న రోడ్డు విస్తరణలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి నిరసనగా విస్తృత పర్యటన చేశారు. ఆయన వ్యతిరేకంగా గోల్మాల్ రాజగోపాల్ రెడ్డి అంటూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు సగం సగం రోడ్లు వేసి మధ్యలో ఆపేసి అటు వాహన దారులకు, బాటసారిలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని, ఆయన భాద్యతరాహిత్యం వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రోడ్లు పై నీరు నిలిచి అధ్వానంగా మారాయి అన్నారు. 100 ఫీట్ల రోడ్డు ను ఏర్పాటు చేయకుండా, తన ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారని రాబోయే రోజుల్లో భవిష్యత్ తరానికి ఇబ్బందిగా ఉంటుందని విమర్శించారు. రోడ్డు విస్తరణ పనులు మునుగోడు ప్రజల అందరి కోసమా లేదా తన కాంగ్రెస్ కార్యకర్తల మెప్పు కోసమా అని ఎద్దేవా చేశారు అలాగే చండూరు మున్సిపల్ ప్రజలు అన్నం తిని కాకుండా, సంవత్సర కాలంగా దుమ్ము, ధూళి తో తిని బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజవర్గం పై అవగాహన లేని ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధి ఎలా చేయాలో అర్థం కాని అసమర్థత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అని విమర్శించారు. ఆయనకు మంత్రి పదవి పైన ఉన్న శ్రద్ధ, ఇక్కడి ప్రాంతం పై లేదన్నారు. నియోజకవర్గానికి కనీస నిబద్ధత కూడ లేకుండా వ్యవహరిస్తున్నారు, ఇది బాధాకరం," అని అన్నారు. తను ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిఏ అని అన్నారు. ఆయన కోతలు మాటలు తప్పా అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. తన రాజీనామాతో మునుగోడు అభివృద్ధి చెందని పదేపదే చెబుతున్నావు.. దమ్ముంటే మళ్ళీ రాజీనామా చేయి అధిక నిధులు వస్తాయని ఎద్దేవ చేశారు. గ్రామాల్లో నా హయాంలో వేసిన శిలాఫలకాలను కూడా కూలుస్తున్నారు" అని మండి పడ్డారు. రాష్ట్ర ప్రజలందరూ మళ్ళీ కెసిఆర్ ఏ రావాలని ఎదురు చూస్తున్నా రని అన్నారు. తప్పకుండా ఆ రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్త పార్టీ సతీష్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నపర్తి శేఖర్, గుర్రం వెంకట్ రెడ్డి, తేలు కుంట్ల చంద్రశేఖర్, ఎత్తపు మధుసూదన్ రెడ్డి, అనిల్ రావు, చొప్పరి దశరథ యాదవ్,మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వసంతోత్సవ సేవ

భువనగిరి మేజర్ న్యూస్: స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ గౌనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి తిలకించి ఆనంద పరవశులయినారు.



# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదప డతాయని ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో అలక సైదిరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్, కంపసాటి కృష్ణ, నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి, ఉదయ్ సింహారెడ్డి, మన్నెం సతీష్, వెంకన్న, నన్నెపంగ శ్రీను, భిక్షం, సందీప్, నాగరాజు, సైదులు నాయుడు,యారవ సురేష్,చారి, ధనుష్, ఉదయ్,చందు, సతీష్ పాల్గొన్నారు.

# తృతీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 13వ తేదీన కోదాడ పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ఎల్ఐసి బిల్డింగ్‌లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి తృతీయ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో తృతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన పలువురు నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులు మారిన జెండాలు, అజెండాలు మారిన బీసీ బ్రతకులు మాత్రం మారలేదని, ప్రతి ఎన్నికల్లోను ప్రతి రాజకీయ పార్టీ బీసీలను ఉద్ధరిస్తామని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఉద్దరణే లక్ష్యమని ఊకదప్పుడు ఉపన్యాసాలు చెబుతుంటారని తీరా ఎన్నికల్లో లబ్ధిపొందిన అనంతరం బీసీల ఊసే ఉండటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణలో అధికారంలో ఉన్న ఒక రాజకీయ పార్టీ బీసీ యువతకు స్వయం ఉపాధి అందిస్తామని ఇంటర్వ్యూ నిర్వహించి ఐదులక్షల మందికి మొండిచెయ్యి చూపారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్, రైతు సంఘం నాయకులు జక్కుల రమేష్, విద్యార్థి సంఘం నాయకులు కొమ్మరాజు వెంకట్, కందుల వెంకటేశ్వర్లు, స్టాలిన్, జడ వెంకన్న, జక్కుల శ్రీను, సోమగాని కృష్ణ, బత్తిని మల్లయ్య, జక్కుల రమణ, సుందరయ్య పాల్గొన్నారు.

# రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ వేతనాలు పెంపు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ కు నూతన వేతన ఒప్పందం జరిపి,వేతనాలు పెంచినట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ సభ్యులకు, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు)కు మధ్య చర్చలు జరిపి, నూతనంగా డ్రైవర్లకు, రోజు వారీ కూలీలకు అదనంగా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్లు తెలిపారు. రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌కు, మిల్లు యజమానులకు మధ్యవర్తిగా సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి చర్చలలో పాల్గొనగా, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు, కార్యదర్శి పోలా పెద్దయ్య, మిల్లర్లు పందిరి శ్రీను,వేలుపల్లి శంకరయ్య, వనపర్తి వెంకటేశ్వర్లు, రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, నాయకులు రాచకొండ శ్యాం సుందర్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏళ్ల మారయ్య, కార్యదర్శి తిరుపతి, నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, నర్సింహా తదితరులు పాల్గొ న్నారు. వేతనాలు పెంచిన రైస్ మిల్లు యజమానులకు, యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# సేవా నేస్తాలకు అవార్డుల ప్రదానం అభినందనీయం

**విశ్రాంత శాస్త్ర వేత్త అనిల్ కుమార్ ప్రముఖ సిద్ధాంతి**
**స్వర్ణ కంకణం గ్రహీత బేతు సత్యనారాయణ**
**విజయ లక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ అధ్వంలో**
**30 మందికి అవార్డులు ప్రదానం**



మోత్కూర్, మేజర్‌న్యూస్ : వివిధ రంగాల్లో నిస్వార్థంగా విశేష కృషి చేస్తున్న సేవా మూర్తులను గుర్తించి అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయమని ఏరువాక కేంద్రం యాదాద్రి జిల్లా విశ్రాంత శాస్త్రవేత్త ఏ అనిల్ కుమార్, ప్రముఖ సిద్ధాంతి స్వర్ణ కంకణం గ్రహీత బేతు సత్య నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్య వైశ్య భవన్ లో జరిగిన సేవా నేస్తం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ మోత్కూరు విజయలక్ష్మీ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి 30 మంది నిస్వార్థ సేవకులకు అవార్డులు ప్రదానం చేసి గౌరవించుకోవడం అభినందనీయమని ప్రశంసించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ కార్యక్రమము ఆదర్శనీయమని, అభినందనీయమని కొనియాడారు. మోత్కూరు విజయలక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మోత్కూరు బ్రహ్మ ఆచార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు నేస్తం విభాగంలో పోతరబోయిన కృష్ణ, కొణతం జాన్ రెడ్డి, మిడి దొడ్డి పురుషోత్తం రెడ్డి, దొండ దశరథ, గుజ్జం వెంకటేష్,ముప్ప శంకర్ రెడ్డి, బత్తిని మహేష్,భీమన బోయిన ఐలయ్య,ఎన్నం వెంకట్ రెడ్డి, జర్నలిస్టు నేస్తం అవార్డు విభాగం లో చేపూరి అనిల్, అవిశెట్టి యాదగిరి, వారాల రాకేష్,కవి నేస్తం మర్రి జయశ్రీ, విద్యా నేస్తం పసల విజయా మరియన్న దంపతులు, పారిశుధ్య నేస్తం అవార్డు పందుల యాదగిరి, కూరెళ్ల శ్రీహరి, ప్రతిభా నేస్తం అవార్డులు గుజ్జం సాయి కృష్ణారెడ్డి, పెండెం బ్రాహ్మణి, క్రీడా నేస్తం మోత్కూరు యాదయ్య, విశిష్ట ప్రతిభా నేస్తం వికీపీడియన్ వంగరీ ప్రణయ్ రాజ్‌లను ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. కోమటి మత్స్యగిరి సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పానుగంటి ప్రద్యుమ్నా చారి, కాసోజు బ్రహ్మ చారి,వితలా చారి, కన్నెకంటి అనంతా చారి, విశ్రాంత ఉద్యోగులు అవిశెట్టి అవిలు మల్లు, తొగిటి మనోహర చారి, మర్రిఆనందం, మొగుళ్ల పల్లి సోమయ్య, కలిమెల నర్సయ్య, మోత్కూరు శ్రీనివాస్, మోత్కూర్ ప్రదీప్ శర్మ, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పోలినేని ఆనందమ్మ, కాంభోజు మహేందర్,చేతరాశి వెంకన్న, బిళ్లపాటి గోవర్ధన్ రెడ్డి, సజ్జనం మనోహర్, నిలిగొండ సైదులు, మోత్కూరు రమేష్,సురేష్, జయ ప్రసాద్,బయ్యని రాజు, పోలినేని స్వామి రాయుడు, కోమటి జనార్ధన్, వారాల యాదగిరి, ఇండ్ల రాం ప్రసాద్, పట్టూరి అంజయ్య, కళ్లెం నర్సయ్య,విజయ లక్ష్మీ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు శివ,స్వాతి, కవిత,సరిత తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ వీరుడుకి ఘనమైన నివాళులు

దామరచర్ల, మేజర్‌న్యూస్ : నర్సాపురం గ్రామంలో భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్నటువంటి యుద్ధంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళినాయక్ వీరమరణం పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆ వీర జవాన్‌కు నరసాపురం గ్రామం పార్టీలకు అతీతంగా సుమారు 50 నుంచి 100 మందితో క్యాండిల్స్ ప్రదర్శనతో భారీ ర్యాలీ తోపాటు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఒక మారుమూల గిరిజన తండాకు చెందిన గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ దేశ రక్షణలో భాగంగా అగ్ని వీర్‌లో చేరి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పాకిస్తాన్ ఉగ్రవాదులను సుమారు ఐదు నుంచి పది మందిని చంపి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఈ దేశం కోసం భరతమాత ముద్దుబిడ్డగా తన ప్రాణాలను అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



# ఈనెల 20 తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**రణపంగ కృష్ణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు**



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మోదీ ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను కార్మిక లోకం సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె డోర్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో కార్మికులకు, కర్షకులకు ఉపయోగ పడే చట్టాలు తేకపోగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పార్లమెంటు సాక్షిగా మెజార్టీ బలం తో రద్దు చేసి కార్పోరేట్ కంపెనీలకు ఉపయోగ పడే లేబర్ కోడులను తేవడం చూస్తే మోదీ ప్రభుత్వం ఎవ్వరీ ప్రయోజనాలు కాపాడుతున్నరో అర్థం అవుతుంది అన్నారు. జాతీయత పేరుతో అధికారంలోకి వచ్చిన మోదీ జాతి సహజ సంపదలను కార్పొరేట్ శక్తులకు ధార దత్తం చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాని తూట్లు పొడిసి మనువాద రాజ్యాంగాన్ని తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసి కంపెనీ వ్యవసాయ చట్టాలను తెస్తున్నారన్నారు. కార్మిక కర్షక ఐక్యంగా జాతీయ కార్మిక సంఘాలు కలిసి చేస్తున్న సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కమిటీ అన్నీ రంగాల కార్మికులను కలిసి సమ్మె యొక్క ఉద్దేశ్యాన్ని ప్రచారం చేస్తున్నామని తెలిపారు. కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాసు, నగరికంటి నరసయ్య, శ్రావణి, ఒగ్గు మట్టయ్య, సిలివేరు సైదులు, ఎల్లమ్మ, సత్తమ్మ, నరేష్ .రమణ. వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నకిరెకంటి మధు జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ మండల కోఆర్డినేటర్ నకిరేకంటి మధు జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూరెడ్డి సంజీవరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి గుగులోతు కృష్ణా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, మాజీ ఎంపీటీసీ నకిరేకంటి వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు దేవి రెడ్డి నర్సిరెడ్డి, నకిరేకంటి మధు, అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు కందుకూరి శ్రీకాంత్, దేవరకొండ సాయి, మహేష్, ఉపేందర్, వినీత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దుడుకు లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

## బీసీ సంక్షేమ సంఘంలో అంచలంచెలుగా ఎదిగిన నేత డాక్టర్ ఆర్.అరుణ్ కుమార్





నల్గొండ, మేజర్‌న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ జన్మదిన వేడుకలను బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మున్నస ప్రసన్నకుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లబోయిన సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి నాగరాజుల ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ లయన్స్ క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ యువజన సంఘాల, విద్యార్థి సంఘాల జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.అరుణ్ కుమార్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్, పిల్లి రామరాజు యాదవ్ చీర పంకజ యాదవ్, సిరిపోలు వెంకటపతి, చిలువేరు చంద్రయ్యలు విచ్చేసి దుడుకు లక్ష్మీనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి గజమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి బీసీ సంక్షేమ సంఘంలో అంచలంచెలుగా ఎదిగి జిల్లా అధ్యక్షులయ్యారని వారి నాయకత్వంలో నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధి పథంలో నడుస్తూ బీసీలను చైతన్యవంతం చేయడం కోసం అనేక సభలు సమావేశాలు పోరాటాలు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నడని అందుకు లక్ష్మీనారాయణ అందరిని కలుపుకొని ముందుకెళ్తున్నాడని వారు ప్రశంసించారు. గత ఎన్నికలలో దుడుకు లక్ష్మీనారాయణ నాయకత్వంలోని బీసీ సంక్షేమ సంఘం బీసీ అభ్యర్థుల విజయానికి కృషి చేశాడని, అలాగే ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో చట్టసభల్లో రిజర్వేషన్లు కూడా సాధిస్తామని వారు పేర్కొన్నారు. అందుకు జిల్లా ప్రజలు దుడుకు లక్ష్మీనారాయణ నాయకత్వంలో ఏకమై ముందుకు సాగాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి వేణు యాదవ్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు సింగం లక్ష్మి, బొబ్బిలి గోపాలకృష్ణ యాదవ్ కే.పర్వతాలు ఈ బీసీ చైర్మన్ సత్యనారాయణ, కంది సూర్యనారాయణ, బొడ్డు కృష్ణమూర్తి, అంబటి వెంకన్న, పాలడుగు నాగార్జున బోనగిరి దేవేందర్ పంతుల సైదులు గౌడ్ పుట్ట వెంకన్న గౌడ్ తదితరులు కూడా దుడుకు లక్ష్మీనారాయణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎస్ఐ యుగంధర్ గౌడ్





వలిగొండ, మేజర్‌న్యూస్ : భారత్ పాకిస్తాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వలి గొండ ఎస్ఐ వి.యుగంధర్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధం జరుగుతున్న దృశ్య ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడంతో పాటు ఎట్టి పరిస్థితుల్లో డ్రోన్లను ఎగుర వేయరాదని ఆయన సూచించారు. అదేవిధంగా బాంబులను కూడా ఎవరు కాల్చవద్దని పేర్కొన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో కొన్ని తప్పుడు వార్తలు వస్తున్నాయని అలాంటివి ఎవరు కూడా పోస్ట్ చేయవద్దని కోరారు. ప్రభుత్వం పకడ్బందీ నిబంధనలను విధించడం జరిగిందని ఎవరు కూడా ఉల్లంఘించరాదని ఆయన అన్నారు. పాకిస్తాన్ సరిహద్దులలో ఉన్న రాష్ట్రాలలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం జరిగిందని రాత్రి సమయాల్లో పూర్తిగా విద్యుత్‌ను నిలిపి వేస్తుందని ఇప్పటికే సరిహద్దు గ్రామాలలో తగిన విధంగా చర్యలు తీసుకుంటుందని ప్రజలను అప్రమత్తం చేస్తూ షాపింగ్ మాల్స్ షాపులు గుంపులుగా ఉండకుండా ఇళ్లల్లోకి పంపించడం జరుగుతుందని మునుమందు ఇక్కడ కూడా ఏమైనా పరిస్థితులు వస్తే ముందుగానే దాన్ని ఎలా ఎదుర్కోవాలని దానిపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు అదేవిధంగా గ్రామాలలో గొర్లు మేకలు, గేదెలకు సంబంధించి దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని అధికంగా గేదెలు గొర్లు ఉన్నవాళ్లు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని ఆయన కోరారు. ఈ పీస్ ప్రోగ్రాంలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు శనివారం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి గాంధీ తెలిపారు. డైకిన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ ఎంపికలో 24 మంది ఎంపికయ్యారని, అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సిద్ధార్థ, కిషోర్ మరియు విద్య సాగర్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ ఏజాజ్, రమేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్‌జీఎస్ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : లంబాడీలు, బంజారాలు మాట్లాడే (గోర్ బోలి) భాషను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాలియా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఈనెల 24, 25 తేదీలలో హాలియా పట్టణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను లిపి లేకపోయినా భారత దేశంలో 11 రాష్ట్రాలలో మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గోర్బోలి భాషను ఎనిమిది షెడ్యూల్లో చేర్చాలని ఏకీగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ఈ శిక్షణ తరగతులు గిరిజనులకు విద్య సామాజిక న్యాయం వైజ్ఞానిక విజ్ఞానం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, టీఆర్‌జీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రామవత్ నరేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లాలూ నాయక్, రమావత్ రమేష్ నాయక్, తిరుమలగిరి సాగర్ మండల సహాయ కార్యదర్శి నేనావత్ ముని నాయక్, కుర్ర మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన కె.నరేష్ పుట్టిన రోజు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కె.గోపి, శ్రావణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు వారి సంయిక్త ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొని ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సత్య నారాయణ మాట్లాడుతూ ఇలా పుట్టిన రోజు వివాహ వార్షికోత్సవాలు. అలాగే వారి వారి గృహాలలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఇలా ఆశ్రమాలలో అన్నదానం చేయడం. పుణ్య కార్యం అని ప్రతి ఒక్కరు స్పందించి. ఇలాంటి ఆశ్రమాలకు. ఇలాంటి అన్నదాన కార్యక్రమాలతో పాటు ఎవరికి తోచిన విధంగా వారు నిత్యావసర వస్తువులు కూరగాయలు. ఆశ్రమానికి కావాల్సిన. వివిధ. గృహపకరణ వస్తువులతో పాటు. వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి అండగా నిలవాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో. దాతలు. కె. నరేష్ కె శ్రావణి. డి.గోపి. మనస్వి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.